Regd. No. H/NB 18

విడిప్రతి 50 పైసలు

శుక్రవారం 22-9-1978

నెల్లూరు
శ్రీనివాసమహల్ లో
2-9-78 నుండి ప్రతిరోజు
11-30 నుండి 2 గంటలవరకు
ఒక హిందీచిత్రం
ప్రదర్శింపబడును
- డిష్ట్రిబ్యూటర్సు -
రాజశ్రీ (ప్రై) లిమిటెడ్
విజయవాడ.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 49 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 38

రూ. 100 వస్త్రములను కొని
రూ. 15000 ఉచితబహుమతులను
పొందండి
మొదటి బహుమతి
ఆల్విన్ పుష్పక్ స్కూటరు
రెండవ బహుమతి-
టెలివిజన్
ఇంకనూ 50 వివిధబహుమతులు కలవు
పూర్ణా డిపార్టుమెంటల్ స్టోర్స్
సబేదారు పేట - నెల్లూరు.

# ముఖ్యమంత్రి అభ్యర్థే పి సి సి అధ్యక్షుడవుతాడు

మా ప్రత్యేక విలేఖరి

రాజకీయాలలో అసమ్మతి-లేదా అసంతృప్తి- వర్గం అనేది తప్పనిసరేగాని, ఆ వర్గం అసమ్మతికి అసంతృప్తికి తగిన రాజకీయ కారణాలుంటేనే దానికి బలం బలం ఏర్పడుతుంది. మన రాష్ట్ర రాజకీయాలలో ఇప్పుడిప్పుడే బయటపడుతున్న 'అసంతృప్తి వర్గం' స్పష్టమైన అసంతృప్తిని ప్రకటించలేక పోవడంవల్ల, దానికి అంతగా వట్టు దొరకడంలేదు. మొన్న 17 తేది రాత్రి రాజమల్లుగారి ఇంట్లో సమావేశమైన అసంతృప్తి వర్గీయులు వెలిబుచ్చిన అసంతృప్తి అంతా కేవలం ఏదో సాకుగా ఉన్నదేకాని కానీ, అందులో సత్తాఏమీ కనబడ్డంలేదు. ఇరవై సూత్రాల కార్యక్రమాన్ని, భూసంస్కరణల్ని అమలు చేయించగల వ్యక్తిని పి. సి. సి. అధ్యక్షుడుగా నిర్ణయించాలని వారు కోరుతున్నారట. ఇరవై సూత్రాల కార్యక్రమాన్ని తన ప్రభుత్వం తు చ తప్పకుండా అమలు జరపగలదని, అందులో ఏమాత్రం సందేహం లేదని ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి పదేపదే చెప్తున్నారు; ఆ ప్రకారమే ప్రభుత్వ కార్యకలాపాలను రూపొందిస్తున్నారు, ఆయన గానీ, ఆయన ప్రభుత్వంగానీ, 20 సూత్రాలకు, భూసంస్కరణలకు వ్యతిరేకులైతే, అప్పుడు ఈ అసమ్మతి వర్గీయుల నిర్ణయానికి అర్థం ఉంటుంది, అవసరమా

—తరువాయి 7 వ పేజీలో



అసెంబ్లీ స్పీకర్ దివి కొండయ్యచౌదరిగారు ఇంగ్లండులో స్పీకర్ల సమావేశంలో పాల్గొనడానికి 16 తేది బయల్దేరి వెళ్లారు. ఈ సందర్భంలో ఆయన అమెరికా తదితరదేశాలుకూడా సందర్శిస్తారు. చిత్రంలో ఎడమవైపు: కొండయ్యచౌదరిగారికి స్థానిక ఆయన ఇంటివద్ద ముఖ్యమంత్రి డాక్టరు చెన్నారెడ్డిగారు శుభాకాంక్షలు తెలియచేస్తున్నారు. కుడివైపు: కౌన్సిల్ యాక్టింగ్ ఛైర్మన్ సయ్యద్ ముఖాసిర్‌షా విమానాశ్రయంలో వీడ్కోలు యిస్తున్నారు.

రూ. 3500 లకే రాజ్‌దూత్

న్యూమోడల్ మోటారుసైకిల్‌ను
మీ స్వంతం చేసుకోండి!




మిగతా పైకమును నెలసరి వాయిదాలలో చెల్లింపు పద్ధతిలో
బ్యాంకు ఋణములను యిప్పించబడును:
భారతదేశములో ఇదిఒక్కటే 50 కిలోమీటర్లు స్పీడుతో 1లీటరు పెట్రోలుకు
45 కిలోమీటర్లు నడచును.

గ్రామ్స్ : ఎస్కార్ట్ సేల్ ఫోన్లు : ఆఫీసు 684, నివాసం 170

M/s గోల్డుఫీల్డ్స్

6, పాతపోస్టాఫీసు రోడ్డు.
నెల్లూరు.524003 (ఆంధ్రప్రదేశ్)

"విడాల్ ఆయిల్స్"

మెస్సర్స్ టైడ్ వాటర్ ఆయిల్ కంపెనీవారిచే
తయారుచేయబడినవి.

ప్రత్యేకతలు

- ఇంజను లైఫ్‌ను పెంచును.
- ఇంజను సాఫీగా నడచును
- ఇంజను ఆయిల్ దీర్ఘకాలము మన్నికనిచ్చును.
- 30_40_50_80_90 గ్రేడ్లులో దొరకును
- 1 లీటరు, 5 లీటర్లు ప్లాస్టిక్ టిన్నులలో దొరుకును
- 20 లీటర్లు డ్రమ్ములలో దొరుకును.
- మోటారుసైకిళ్ళకు, కార్లకు, బస్సులకు, లారీలకు సరఫరాచేయగలము
- అన్నిరకముల ట్రాక్టర్లకు, ఆయిల్ ఇంజనులకు సరఫరాచేయగలము
- ఫ్లషింగ్‌ఆయిల్ దొరుకును.
- కటింగ్ ఆయిల్‌కూడా దొరుకును, కార్లు మరియు జీపులు చేసిన్ను తుప్పునుండి కాపాడును. రేడియేటరు తుప్పుపట్టకుండాచేయును,

ఒకసారి వాడిచూడండి!

సంప్రదించండి_

M/s. గోకుల్ అండ్ కో.,

నెం. 6, పాతపోస్టాఫీసురోడ్డు అనిత సినిమాహాలు ప్రక్కన

నెల్లూరు-524003

# మరొక మూడేళ్ళ దాకా సబ్సిడీ కొనసాగింపు?

తెలుగు చలనచిత్ర పరిశ్రమాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల మూడు సంఘాలను నియమించింది. సమాచారశాఖను కూడా నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ఈ విషయంలో ఎంతో శ్రద్ధ చూపుతున్నారు.

ఇటీవల పై సంఘంవారు ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేశారు. వాటిలో ముఖ్యమైనది 1980 మార్చిదాకా, సబ్సిడీ కొనసాగించాలనేది. అంతవరకు, పరిశ్రమకు కావలసిన సదుపాయాలు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కూడా సభ్యులు విజ్ఞప్తి చేశారు.

థియేటర్ల నిర్మాణం తొందరగా జరగాలని, పరిశ్రమలో పనిచేసేవారికి తగిన గృహవసతి కల్పించడంతో బాటు, కలర్ లాబొరేటరీలు, రికార్డింగ్ మొదలయిన విషయాలలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని కూడా వారు ప్రభుత్వానికి సూచించారు. అసలు, ఈ 'విజ్ఞప్తు'లన్నీ, సబ్సిడీ కొనసాగింపుకోసమే చేశారా అనిపిస్తున్నది.

కొన్ని వారాలక్రితం 'జమీన్ రైతు'లో వ్యాఖ్యానించినట్టు, కేవలం సబ్సిడీకోసమే చిత్రాలు నిర్మిస్తే, అది అవకాశవాదమే అవుతుందిగాని, స్వాభిమానం అనిపించుకోదు. ఇటువంటి 'గోడమీదపిల్లుల' వల్ల పరిశ్రమకే నష్టం. ప్రసిద్ధ నిర్మాతలయిన డి. వి. యస్. రాజు, డి. మధుసూదనరావు, యు. విశ్వేశ్వరరావుకూడా సబ్సిడీకోసం ఎగబ్రాకటం విడ్డూరంగా ఉంది.

ఇప్పటికయినా, మన నిర్మాతలు సబ్సిడీ విషయాన్ని మరిచి, దిగజారిపోతున్న ప్రమాణాలను తిరిగి నిలబెట్టేందుకు ప్రయత్నిస్తే బాగుంటుంది.

## పి. సి. రెడ్డి చిత్రాలు

నెల్లూరీయుడైన పి. చంద్రశేఖరరెడ్డి ఇప్పటికెన్నో చిత్రాలకు దర్శకత్వం వహించి పేరుతెచ్చుకున్నారు. గతనెలలో ఆయన దర్శకత్వం వహించిన 'స్వర్గసీమ' 'అనుకున్నదిసాధిస్తా' చిత్రాలు విడుదలయ్యాయి. కాని రెండూ విజయవంతం కాలేదు. ఎన్నోళ్ళక్రితమో ప్రారంభించిన 'నవ్వుతూ బ్రతకాలి' చిత్రంకూడా విడుదలకు సిద్ధంగావుంది. అదెలాపోతుందో చూడాలి.

పి. సి. రెడ్డికి అనుభవం ఉంది. వనరులున్నాయి. కాని కథను ఎన్నుకోవటంలోనే ఆయన మెలకువగా ఉండటంలేదనిపిస్తుంది. ఏ రెండుమూడు హిందీ తమిళ చిత్రాల్లోంచో కొన్ని సన్నివేశాల్ని ఏరి కూర్చితే కథవుతుందా? కథాకథనంలో పి. సి. రెడ్డి దృష్టిని కేంద్రీకరించి, పట్టుదలతో పనిచేయాలి.

ఇప్పుడాయన తెలుగు, తమిళం, కన్నడభాషల్లో ఒక చిత్రాన్ని ఏకకాలంలో దర్శకత్వం చేయబోతున్నారని వార్తలు వస్తున్నాయి. ఈ అవకాశాన్నయినా ఆయన సద్వినియోగం చేసుకోవాలి.

## 'వేమన'గా నాగేశ్వరరావు

కొన్ని జటిలమైన పాత్రల్ని పోషించి తమ కళాతృష్ణను తీర్చుకోవాలని ఏ నటుడికైనా ఉంటుంది. ఒకస్థాయికి వచ్చిన తర్వాత, వారు అలాంటి పాత్రలు గల చిత్రాల్ని వారు స్వంతంగా నైనా నిర్మిస్తారు లేదా తమ అనుయాయులచేత తీయిస్తారు. నాగయ్యగారు నటించిన 'వీరలపాట్లు' చిత్రంలోని పాత్రను నాగేశ్వరరావు ధరించి మెప్పించాలనుకున్నారు. కాని ఆ చిత్రం విజయవంతంకాలేదు. రామానాయుడు, నాగేశ్వరరావుతో 'వేమన' చిత్రాన్ని తీస్తానన్నారు. కాని జరగలేదు. నాగయ్య ధరించి, మెప్పించిన పాత్రల్ని నాగేశ్వరరావు చేయలేకగాని 'వీరలపాట్లు' రూపొందించినతర్వాత 'వేమన' నిర్మాణం వెనక్కువెళ్ళింది.

## సినిమా

కాని నాగేశ్వరరావుకు మళ్లీ ఇప్పుడొక అవకాశం వచ్చింది. 'రావణుడే రాముడైతే' చిత్రాన్ని సమర్పిస్తున్న కృష్ణవేణి, నిర్మాత అనూరాధాదేవి తమ తదుపరి చిత్రంగా 'విశ్వదాభిరామ వినురవేమ' పేరుతో వేమనకథను దాసరి నారాయణరావు దర్శకత్వాన నిర్మించనున్నట్లు ప్రకటించారు.

నాగేశ్వరరావు అదృష్టవంతుడు!

## అన్నపూర్ణలో 'బంగారుబాట'

గతంలో 'వస్తాడే మాబావ' చిత్రాన్ని రూపొందించిన బి. గోపాలకృష్ణ దర్శకత్వంలో సంజయ్ ఆర్ట్ పిక్చర్స్ వారు నిర్మించబోయే 'బంగారుబాట' చిత్రం 7వతేది అన్నపూర్ణ స్టూడియోలో [illegible] శ్రీ దివి కొండయ్యచౌదరి స్విచ్ ఆన్ చేయటంతో ప్రారంభమయింది. సమాచారశాఖ డైరెక్టరు - జనరల్ శ్రీ ఎ. ఆర్. బాజీ క్లాప్‌కొట్టారు.

ఈశ్వరరావు- భావన ముఖ్యపాత్రలు ధరించే ఈ చిత్రంలో చిట్టిబాబు, విజయకుమార్, రాజ్యలక్ష్మి, విజయశ్రీ వగైరా ప్రసిద్ధ కళాకారులుంటారట. స్వర్గీయ ఘంటసాల కుమారుడు, విజయకుమార్ ఈ చిత్రానికి సంగీతదర్శకత్వం వహిస్తున్నాడు.

కేవలం బాక్సాఫీసు కలెక్షన్లకోసం పేరున్న నటులకోసం పడిగాపులుగాసే నిర్మాతలున్న ఈ రోజుల్లోకూడా, కొత్త

—కొనసాగింపు 10 వ పేజీలో

# పాడిందే పాడరా అన్నట్టున్న ఎన్. టి. రామారావుగారి శ్రీరామపట్టాభిషేకం

డాక్టర్ నందమూరి తారక రామారావు 'శ్రీరామపట్టాభిషేకం' చిత్రానికి స్క్రీన్‌ప్లే, దర్శకత్వం వహించటమేకాక, ఆ చిత్రానికి నిర్మాతకూడా. ఇంతకుమించి ఆయన ఆ చిత్రంలో రాముడు, రావణుడు పాత్రల్ని ధరించారు.

ఈ రెండు పాత్రల్ని ధరించటంలో యివ్వాడు ఆయనకు కొత్తగా వచ్చిన ఘనత ఏమీలేదు. ఆయన యవ్వనదశలో ఉండగానే 'లవకుశ'లో రాముడుగా, 'సీతారామకళ్యాణం'లో రావణాసురుడుగా నటించి అశేష ఆంధ్ర ప్రజానీకం చేత కీర్తి [illegible].

ఇన్నేళ్ళకు మళ్ళీ ఆ రెండు పాత్రల్ని కలిపి ఒకే చిత్రంలో ధరిస్తున్నారంటే- ఇన్నేళ్ళలో ఆయన గడించిన అనుభవంతో యింకా ఆ పాత్రలకు మెరుగులు దిద్దుతారని ఆశించటంలో తప్పులు ఏమీ లేదు కాని చిత్రంచూసిన తర్వాత పాత చిత్రాల్లోని ఆయన నటనే బాగుందనిపించింది. రావణాసురుడు పాత్రలో ఆయన వాచకం చూస్తుంటే స్వర్గీయ ఎస్. వి. రంగారావు బాణీ కనిపిస్తుంది, కాని ఎన్. టి. ఆర్. కనిపించరు.

దర్శకుడుగా ఎన్. టి. ఆర్. అనాటికన్నా ఏమైనా పురోగమించారా అంటే అదీ కనిపించదు. లోగడ ఎన్. ఎ. టి. వారి 'సీతారామకళ్యాణం' చిత్రానికి బి. ఎన్. మూర్తి దర్శకుడుగా పేరువేసినా,

## 'శారద'

చిత్రాన్ని డైరెక్టుచేసింది రామారావేనని అందరికీతెలిసిన విషయమే. మరి అనాటికన్నా యీనాడు దర్శకత్వంలో వచ్చిన అభివృద్ధి ఏముంది? ఒక్కొక్కదృశ్యం నాటకీయంగా చిత్రించబడిందిగాని సినిమాటిక్‌గాలేదు. ఆంజనేయుడు సముద్రాన్ని లంఘించేదృశ్యాన్నయినా సరిగాతీయలేదు. కేవలం ఆంజనేయుడుబొమ్మ పోతున్నట్టు వుందిగాని ట్రిక్‌వర్క్ విషయంలోనైనా శ్రద్ధతీసుకోలేదు. శ్రీరాముని కై ఎదురుచూస్తున్న శబరిదృశ్యాన్ని చిత్రీకరించటం కూడా చాలా పేలవంగావుంది. ఇదే సన్నివేశం బాపు దర్శకత్వం వహించిన

—కొనసాగింపు 10 వ పేజీలో




# హోటల్ సింహపురి

నెల్లూరు

## ఉద్యోగాలకు దరఖాస్తులు

లియో హోటల్ ఎంటర్‌ప్రైజెస్ (ప్రై) లిమిటెడ్: నెల్లూరు, వారు త్వరలో నెల్లూరులో ప్రారంభించబోయే "హోటల్ సింహపురి"కి ఈ క్రింద పేర్కొనబడిన ఉద్యోగాలకు అర్హతకలిగినవారు దరఖాస్తులు పంపుకొనవచ్చును,

| ఉద్యోగం | అర్హతలు |
| --- | --- |
| మేనేజరు-1 | పట్టభద్రుడైవుండాలి. ప్రసిద్ధమైన హోటల్‌లో పని చేసిన అనుభవం కలిగివుండాలి. |
| రిసెప్షనిస్టులు-3 | ఎస్. ఎస్. సి పాసైవుండాలి. స్టార్ హోటల్స్‌లో మూడేళ్ళ అనుభవం వుండాలి. వయస్సు 25-30 మధ్య వుండాలి. పాస్‌పోర్టుసైజు ఫోటో జతచేసిపంపాలి. |
| క్యాషియర్-1, బిల్ మేకర్-1 | ఎస్. ఎస్. సి. పాసైవుండాలి. పూర్వానుభవం వున్న వారికి ప్రాధాన్యం |
| టెలిఫోన్ ఆపరేటర్-1 | స్త్రీలకే అవకాశం. ఎస్. ఎస్. సి. పాసై పూర్వానుభవం కలిగినవారు పాస్‌పోర్టుసైజు ఫోటో దరఖాస్తు పంపాలి. |
| హెడ్ కుక్-1 | శాకాహార వంటకాలలో మంచి అనుభవం కలవారు మాత్రమే దరఖాస్తు పంపాలి. స్టార్ హోటల్స్‌లో పనిచేసినవారికి ప్రాధాన్యం. సర్టిఫికేట్లుకూడా జత చెయ్యాలి. |
| సర్వీస్ బాయ్స్, రూమ్ బాయ్స్, టేబిల్ క్లీనర్స్ | హోటల్స్, లాడ్జీల్లో అనుభవంకలిగిన యువకులకు ప్రాధాన్యం. |

దరఖాస్తులను పూర్వానుభవం తెలియజేసే సర్టిఫికేట్లు వగైరాలతోపాటు 30-9-78 తేదిలోగా ఈక్రింది అడ్రసుకు పంపుకొనవలెను. ఇంటర్వ్యూకు ఎన్నికచేసినవారికిమాత్రం తెలియపరచబడుతుంది. ఇంటర్వ్యూ రాకపోకలకు ప్రయాణఖర్చులివ్వబడవు.

నెం. 16/603బి
శ్రీనివాస అగ్రహారం
నెల్లూరు

పి. బలరామరెడ్డి
మేనేజింగ్ పార్టనర్
లియో హోటల్ ఎంటర్‌ప్రైజెస్ (ప్రై) లి.

**హోటల్ సింహపురి శుభారంభం త్వరలో!**



త్వరలో మన సింహపురి నగరానికే
గర్వకారణముగా
"హోటల్ సింహపురి"

**నెరొలాక్ ఎక్రైలిక్ ఎమల్షన్**
**నెరొలాక్ సింథటిక్ ఎనామిల్**
**పీన్‌లాక్ ఫ్రెంచి పాలిష్ లతో**

అలంకరించబడుతూ అపురూపమైన అంద చందములతో రాబోవుచున్నది

— సప్లయిదారులు —

# శ్రీ వెంకటరమణా పెయింట్సు స్టోర్సు

— డిస్ట్రిబ్యూటర్స్ —

గుడ్‌లాస్ నెరొలాక్ పెయింట్స్ లి.,
సూపర్ స్నోసెమ్ సిమెంటు పెయింట్సు

— డీలర్సు —

పీన్‌లాక్ ఫ్రెంచి పాలీషు

సంతపేట (ఫోన్ 1416) నెల్లూరు


# 26-9-1977

స్మృతులు మిగిల్చి జ్యోత్స్న వీడిన తేది
ఎందరున్నా శూన్యముగ దోచిన తేది
చిచ్చు రగిల్చి మా గుండెలలాడ్చిన తేది
ఇంటినంతా దిబూచిగా మార్చిన తేది
మా బ్రతుకులలో ఇరులు నింపిన తేది
ఏ లొసుగులెరుగని జీవితం ఆతేదివరకు మాది

ఋతంభరి, ఋష్టతెరుగని ఋచిష్య
ఋజువర్తని, శ్రీ కోడూరు శ్రీరంగారెడ్డిగారి "జాయ"

## కోడూరు జ్యోత్స్న

ఊర్వోయి, ఋబుక్షమునరేగి ఒక్క
ఏడాది కావచ్చిన సందర్భమున
చేమోడ్పుతో...

శ్రీ కోడూరు శ్రీరంగారెడ్డి (భర్త)
కోడూరు గోపీనాథరెడ్డి (భ్రాతుడు)
పెళ్ళకూరు శోభాచంద్రమోహన రెడ్డి (ఉద్వహ)
పెళ్ళకూరు రాధాజయప్రసాదరెడ్డి (ప్రజావతి)



ఉద్గమము 3-7-1937
నిర్గమము 26-9-1977

Edited, Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Tipparajuvari Street, Nellore- (A. P.)